## సంభంధమైన కట్టడపురాయి నెం: 133

# విమోచనా కాలము

## (The Time of Redemption)

ఎఫెసీ 1:3-14, "దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు (యేసుక్రీస్తులో), ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.'

విమోచన రెండు వేర్వేరు భాగములు కలిగియున్నది: "బయటకు వచ్చుట", మరియు "లోనికి వెళ్ళుట". మొదటగా నీవు బయటకు రావలసియున్నది. కొందరు ప్రజలు వారితో పాటు లొనికి లోకమును తెస్తారు. కాని క్రీస్తులో ప్రవేశించుటకు గాను, నీవు తప్పకలోకములో నుండి బయటకు రావలసి యున్నది. విశ్వాసములోనికి ప్రవేశించుటకు, నీవు అవిశ్వాసము నుండె బయటకు రావలసి యున్నది. నీ మార్గములో అక్కడ ఒక్కటి కూడా ఉండరాదు. నిజముగా స్వచ్ఛమైన విశ్వాసమును కలిగియుండుటకు, విశ్వాసములో ప్రవేశించుటకు, నీవు తప్పక వాక్యమును భిన్నమైన ప్రతిదానిని వెనుక విడిచిపెట్టవలసియున్నది.

"విమోచించబడుట" అనగా భావము, "నీవు ఒకప్పుడు యుండిన చోటకు తిరిగి తేబడుట" చూడండి? వారు ఎంత చదువుకున్నా, వారు ఎన్ని డాక్టరు డిగ్రీలు కలిగియున్నా లెక్కకాదు, ఆయన అవిశ్వాసులను విమోచించలేదు. ఆయన వారిని విమోచించలేడు, కారణమేమనగా, వారు విమోచింపబడదగిన వారు కాదు: వారు వారి గమ్యమునకు వెళ్ళవలసియున్నారు. నీవు ఆయనలో యున్నావు, మరియు ఆయనలో ఒక భాగమైయున్నావు. కారణము నీవు ఆయన యొక్క ఆలోచనలో ఒక భాగమైయున్నావు. జగత్తు పునాధికి ఎ ముందే, ఆయన నిన్ను పిలిచియున్నాడు (ఎఫెసీ 1:3-4: 2తిమోతి 1:9-10).

మన ప్రధానత్యము పరలోకములో యున్నది. నేను రోమునకు వెళ్ళుట లేదు: నేను చనిపోయినపుడు, నేను పరలోకము వెళ్ళుచున్నాను. చూడండి, చూడండి? ప్రధానత్వము పరలోకములో యున్నది. శరీరము తప్పక శిరస్సును వెంబడించాలి, భార్య, తనభర్తను వెంబడించినట్లుగా (యోహాను12:32) ఆదాము మోసగించబడలేదు,

అతడు హవ్వతోనడిచి బయటకు వెళ్ళాడు. (ఆదికా 1:22 - 24) హవ్వ మోసగించబడింది. ఆమె అపరాధములోపడింది. లేనిచో శరీరము యొక్క సంపూర్ణ పునరుత్థానము, ప్రభువైన యేసుదినమున ముందుకు వచ్చియుండేది, ఆయన సమాధిలో నుండి బయటకు వచ్చినప్పుడు, ఆయన ఆమెను విమోచించవలసి యుండెను, అదే ఆయన యొక్క శరీరము, ఆయన యొద్దకు వచ్చుటకుగాను, ఆమె విమోచించబడవలసి యుండెను. మీరు దానిన చూస్తారా? ఓ, అయ్యో, చూడండి? అది అప్పుడే సంభవించి యుండేది. విమోచన ముందుకు కొనసాగుచున్నది.

ఇప్పుడు, మీరు ముద్రలను చూస్తారా, ఆయన తన మధ్య వర్తిత్వపు పనిలో ఆవెనుక విమోచించుచున్నాడు ? కాని ఒక దినమున, ఆయన విమోచించిన గ్రంథమును తీసుకొనుటకు వస్తాడు (ప్రకటన 5:1-5), ఆ గ్రంథములో యున్న వారందరూ ఆయన వారు, ఏలయనగా ఎ అది విశ్వాసియై యున్నాడు, గ్రంథములోని మాటలు, వాక్యము ఆయనైయున్నాడు, దానిలో యున్నవారందరూ, ఈ విమోచనా గ్రంథము కొరకు ఆయన ముందుకు వస్తాడు, ఆయన ఎంగొర్రెపిల్లగా వధించబడి నపుడు, జగత్తు పునాధికి ముందే వారి పేర్లు ఈ గ్రంథములో వ్రాయబడినాయి (ప్రకటన 13:8:17:8). ఈ రోజున ఆయన ఇక్కడ వాక్యములో యున్నాడు, ఆయన అక్కడ చేసిన దానినే ప్రత్యక్షపర్చుచున్నాడు. ఆమె (వధువు) మరొక ప్రధానత్వమును ఆమె గుర్తించదు. లేదండి. అక్కడ బిషప్ లేదు, ఏమియూలేదు. ఆమె ఒకే ప్రధానత్వమును అంగీకరిస్తుంది. అదేక్రీస్తు: మరియు క్రీస్తు వాక్యమైయున్నాడు. ఓ మై, అయ్యో, నేను దానిని ప్రేమిస్తాను అవునంది.

తేటగా చూపండి, ముందుగా నిర్ణయించబడిన వారు మాత్రమే, విమోచనలో లెక్కించబడతారు. మీకు అది అర్థమైనదా? మరలా దానిని నన్ను చెప్పనివ్వండి, ముందుగా నిర్ణయించడిన వారు మాత్రమే, విమోచనను లెక్కిస్తారు. ప్రజలు అలా తయారు కావచ్చు. వారు అలాగుయై యున్నారని తలంచవచ్చు. కాని నిజమైన విమోచన ఎవరికనగా, ముందుగా నిర్ణయించబడిన వారికి, కారణము "విమోచన", అనగా భావము, "తిరిగి వెనుకకు తెచ్చుట".. అది నిజమేనా? దేనినైననూ విమోచించుట అనగా, దానిని తిరిగి అసలైన స్థానమునకు తెచ్చుటయే, హల్లెలూయ. కాబట్టి అది ముందుగా నిర్ణయించబడిన వారు మాత్రమే, తిరిగి వెనుకకు తేబడతారు, కారణము ఇతరులు అక్కడ నుండి వచ్చి యుండలేదు.

కాని నిజముగా, దేవుని చేత నిర్ణయించబడినవారు, ఆనిజమైన జన్యువు, అనిజమైన అంకురము, ఒక దేవుని యొక్క ఆత్మ, జగత్తు పునాధికి ముందే దేవునిలో యున్న వారు గుర్తుంచుకోండి. నిజముగా దేవుని యొక్క ఆత్మను మీలో కలిగియున్నవారు, ఇక్కడ మీరుక్రీస్తులో యుండి యున్నారు, ఏలయనగా ఆయన వాక్యము యొక్క పరిపూర్ణతయైయున్నాడు. ఆయన శరీరాకారములో యున్న దైవత్వము యొక్క సంపూర్ణతయై యున్నాడు. లోకమును తనతో సమాధానపరచు కొంటూ దేవుడు క్రీస్తులో యున్నాడు. అప్పుడు నీవు దేవునిలో యున్నట్లైతే, ఒక జన్యువు, ఒక వాక్యము, ఆది నుండి యున్న ఒక గుణలక్షణము, అప్పుడు నీవు ఆయనతో ఇక్కడ భూమి మీద నడిచియున్నాడు. నీవు భూమి మీద ఆయనతో మాట్లాడియున్నావు, నీవు భూమి మీద ఆయనతో శ్రమపడి యున్నావు. నీవు కల్వరిలో ఆయనతో చనిపోయి యున్నావు. నీవు ఆయనతో తిరిగిలేచి యున్నావు, మరియు ఇప్పుడు క్రీస్తుయేసుతో పరలోకపు స్థలములలో కూర్చొండి యున్నావు, అది నీ ఆత్మలో భుజింప బడుచుండగా, ఆయనతో, వాక్యముతో సహవాసము చేయుచుండగా, అదే, “దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాటవలన మనిషి జీవిస్తాడు”.

కాబట్టి మీరు చూడండి, నీవు దేవుని యొక్క ముందు జ్ఞానములో యుండియున్నట్లైతే, అప్పుడు నీవు దేవునిలో భాగముగా మారుచున్నావు. మరియు నీవు ఒక దేవుని యొక్క కుమారుడివిగా లేక ఒక దేవుని యొక్క కుమార్తెగా యుండే ఒకే మార్గము, నీవు దేవునిలో ఒక భాగముగా యుండవలసి యున్నావు. మరియు నీవు లేకుండా దేవుడు సంపూర్ణము చేయబడదు. అలాగున యుండవలసియున్నది. అది సత్యము, ఏలయనగా అక్కడ ఒక్కటి యున్నది, ఒకే ఒక నిత్యజీవపు మూల మున్నది, అది దేవుడై యున్నాడు, మరియు ఆయన మాత్రమే నిత్యజీవమును కలిగి యున్నాడు. చూడండి? ఇప్పుడు, నీవు ఆయనలో ఒక భాగమై యుండి యున్నాడు. ఎంత వరకనగా నీవు ఒక గుణలక్షణమై యున్నావు లేక ప్రారంభములో ఆయన ఆలోచనలో యున్నావు. అది ఆయన వైపు నిన్ను చిన్నగా లాగుతుంది. అదే బ్రతికించ బడవలసి యున్నది. వారిలో కొందరు ఎన్నడూ బ్రతికించబడదు; వారికి కనీసము అది లేదు అంతే. :

శిరస్సు సమాధినుండి పైకి తీయబడినట్లుగా, అలాగుననే ఆయన శరీరము ఎదెనులోనికి ఆయనను వెంబడించును. అందుచేత శరీరము ఏవిధమైన

ప్రధానత్వమును అంగీకరించదు, వాక్యము యొక్క ప్రధానత్వమును తప్ప, ఏ సంఘశాఖ ఏదియు దానికి ఉంచరాదు.

అయితే మీరు చూడండి, విమోచించబడిన వారే ఈ గ్రంథములో యున్నారు అది విమోచనా గ్రంథమై యున్నది. మరియు ఆయన విమోచించిన సమస్తమూ అగ్రంథములో వ్రాయబడి యున్నది. ఆయన ఎందరి కొరకు చనిపోయాడో వారందరూ, వారందరూ ఆ గ్రంథములో వ్రాయబడియున్నారు, ఆయన వారందరిని పూర్తిగా విమోచించువరకు, ఆయన మధ్యవర్తిత్వపు పీఠమును విడవలేదు, మరియు సిలువ నొద్ద ఆయన దానిని విమోచించలేదు, కారణము వారు గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంథములో ముందుగా నిర్ణయించబడి యున్నారు. చివరి వ్యక్తి ముగించబడు వరకు, ఆయన విజ్ఞాపన చేస్తూ అక్కడ నిలిచియుండవలసి యున్నది. మహిమ, కృప యేసుక్రీస్తును వ్యక్తిగా ఉత్పత్తి చేసింది. దేవుడు తన గుడారమును చాచి, దేవుని నుండి వచ్చి ఒక మానవుడయ్యాడు. ఆయన తన సామర్థ్యమును, సర్వశక్తిగల దేవుని నుండి, ఒక మనిషి రూపములో మనిషిగా యుండుటకు, తన్ను మార్చుకొని యున్నాడు. ప్రకారము మనిషిని విమోచించుటకు ఆయన చనిపోగలడు (ఫిలిప్పీ 2:5-11) ఆయనను మనము చూచువరకు కనిపెడదాము. అక్కడ ఎవరూ యోగ్యులుగా లేనప్పుడు. చూడండి?

దేవుడు, ఆత్మయొక్క సృష్టికర్త, మనకు సమీప బంధువుగా మారాడు, మనపాపమును ఆయన మీద తీసుకొనుటకు ఆయన మనిషిగా మారినప్పుడు, వెలను చెల్లించి, తిరిగి మనలను దేవునికి విమోచించెను.

నిన్ను విమోచించుటకు, పూర్తి విమోచనావెలను ఆయన ముగించువరకు, ఆయన విశ్రమించదు. నీవు ఎన్నడైనా పోగొట్టు కొన్న సమస్తము నీకున్న సమస్తము, నిన్ను విమోచించుటకు అది అక్కడే యున్నది. అక్కడ విమోచకుడున్నాడు. ఇప్పుడు క్రీస్తు మనలను విమోచించియున్నాడు. (ఎఫెసీ 1:7-8), ఇప్పుడు మనము విమోచించ బడ్డాము, కాని ఇంకనూ ఆయన తన స్వాస్థ్యమును తనదిగా ప్రకటించుకొనలేదు. దానితో నీవు విభేదించవచ్చు. కాని ఒక్కనిమిషము ఆగండి, మనము చూద్దాము. చూడండి?

ఇప్పుడు ఆయన ఏమిచేస్తాడు? ఆయన వెనుకయుండి, ఆయన రక్తము ప్రతివ్యక్తి కొరకు ప్రాయచిత్తము చేయువరకు, ఆయన విజ్ఞాపన చేయుచున్నాడు, మరియు ఆ గ్రంధములో ఏమి వ్రాయబడియున్నదో, గొర్రెపిల్ల ఎరుగును (1 యోహాను 2:2). కాబట్టి జగత్తుపునాధి నుండి, వారి పేర్లు దానిలో యుండి యున్నవని ఆయన ఎరుగును, కాబట్టి ఆ వెనుక ఆయన నిలబడియుండి, ఆ గ్రంధములో పేరు కలిగిన ప్రతివ్యక్తి విమోచించబడువరకు ఆయన మధ్యవర్తిత్వపు పనిని చేయుచున్నాడు, మరియు అది ముగించబడినది, ఇప్పుడు ఆయన బయటకు నడిచి వస్తున్నాడు.

ఆయన దానిని ఇంకా ప్రకటించుకొనలేదు. చూడండి? ఆయన విమోచనా గ్రంధమును తీసుకొన్నట్లైతే, ఆదాము కలిగియుండి పోగొట్టుకొన్న సమస్తమును, క్రీస్తు తిరిగి విమోచిస్తాడు, ఆయన ఇది వరకేమనలను విమోచించాడు, కాని ఇంకనూ స్వాస్థమును తీసుకొనలేదు. నిర్ణయించబడిన కాలము వరకు, ఆయన తీసుకొనలేదు, మరియు అప్పుడు పునరుత్థానము వస్తుంది (ప్రకటన 20:6), అప్పుడు భూమి తిరిగి నూతన పర్చబడుతుంది, అప్పుడు ఆయన స్వాస్థ్యమును తీసుకొంటాడు. ఆయన మనలను విమోచించినప్పుడు, ఆయన కలిగియున్న స్వాసము, అయితే ఆయనదానిని నిర్ణయించబడిన కాలములో చేస్తాడు. ఓ అయ్యో ఇప్పుడు, ముద్రలు– విప్పబడినప్పుడు, గ్రంథములోని మర్మము బయలు పర్చబడింది. మరియు ముద్రలు సంపూర్ణముగా విప్పబడినప్పుడు, విమోచనా కాలము సమాప్తమైనది, ఏలయనగా గొర్రెపిల్ల విజ్ఞాపనా వీరములను విడిచిపెట్టి తన స్వాసమును ప్రకటించుకొనుటకు బయటకు నడిచి వస్తున్నాడు. దానికి మధ్యలో ఆయన మధ్యవర్తిగా యున్నాడు, కాని ముద్రలు విప్పబడి, ప్రారంభమగుటలోని నిజమైన ప్రత్యక్షత సంభవించినపుడు, గొర్రెపిల్ల కరుణా పీఠమును విడిచి ముందుకు వచ్చుచున్నాడు. అది వాక్య ప్రకారముగా యున్నది. ఆయన దాని మధ్యలో నుండి బయటకు వచ్చి గ్రంధమును తీసుకొన్నాడు (ప్రకటన 5:6–7) కాబట్టి ఇక ఎంత మాత్రము ఆయన మధ్యవర్తికాదు, కారణము వారు ఆయనను సింహముగా పిలిచారు, అది రాజుయై యున్నాడు. అప్పుడు ఆయన మధ్యవర్తి కాదు.

ఆరహశ్యము దేవుని యొక్క రొమ్ములో ఈ సంవత్సరములన్నిటి గుండా, యేసు యొక్క కుడి హస్తము ద్వారా కప్పబడియున్నది. ఆ గొప్పకాపరి, మన దోషమును మనకొరకు ఆయన మీద వేసుకొనెను. యెషయ 53:52లో అన్నాడు.

“మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయ పరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్ట బడెను, మన సమాధానార్ధమైన శిక్ష అతనిమీద పడెను, అతడు పొందిన దెబ్బల చేత మనకు “స్వస్థత కలుగుచున్నది”, దేవుని స్వస్థత యొక్క రహస్యము, యేసుక్రీస్తు లేక దేవుడు యొక్క రొమ్ములో యుంచబడింది, ఆయన దేవుని యొక్క కుడి పార్శ్వమున యున్నాడు, ఆ గొర్రెలు. మాత్రమే ఆయన రొమ్ములో ఆగియున్నవి, అదే రహశ్యము ఆకారణమును బట్టియే అది ఎల్లప్పుడు ఒక గొర్రెగా ముందు చాయగా చూపబడింది. మొదట ఒక గొర్రెయున్నది ఆది (3:21) చివరిగా అది ఒక గొర్రెయైయున్నది ఆకారణమును బట్టియే, ఆయన గొర్రెలపట్ల ఎలా శ్రద్ధ వహించవలెనో ఎరిగిన వాడుగా, అది ఒక గొర్రెలకాపరి యొద్దకు రావలసి యుండెను. మీకు అది అర్ధమైనదా? గమనించండి, మన అతిక్రమ క్రియలను బట్టి ఆయన గాయపర్చబడెను, మన దోషములను బట్టి నలుగ గొట్ట బడెను మన సమాధానార్ధమైన శిక్ష ఆయనమీద పడెను”.

ఆ గొప్పకాపరి, గొర్రెల ప్రవక్త.... కల్వరి సిలువ మీద చెప్పినప్పుడు, మనందరి కొరకు పాపపు జరిమానాను చెల్లించినప్పుడు, ఆయన “అది సమాప్తమైనది”, అని అన్నాడు (యోహాను 13:30) పాపము సమాప్తమైనది: జరిమాన చెల్లించబడింది, అప్పులు తీర్చబడినాయి. అది ఒక సంవత్సరమును తీసుకొనలేదు, లేక ఏదో సంస్కర్కలు లేక మరేదో దినములోనికి అదిచివరగా రాలేదు. అప్పుడే అది తిన్నగా పరిష్కరించబడింది.

దేవుని నియమమును ఉల్లంగించుట ద్వారా, మాటను విచ్ఛిన్నము చేయుట ద్వారా పాపము ఒక్క క్షణములో వచ్చింది. ఈ రాత్రి నాసోదరులారా, నీ ఆత్మ ఒక చైను పై పాతాళములో యున్నది మరియు అచైను ఒక వేధాంత పాఠశాలయొక్క ఉపదేశము కాదు. ఆచైన ఏదో సంఘశాఖలేక నీవు జీవించుచున్న సిద్ధాంతము కాదు, ఆ చైను దేవుని యొక్క వాక్యమైయున్నది. మానవాళి జీవించుటకు దేవుడు తన వాక్యమునిచ్చాడు, మరియు హవ్వ దానిలో ఒక లింకును మాత్రమే విరుగగొట్టింది. ఏచైనుయైనా దాని యొక్క బలహీనమైన “లింకుకంటె బలమైనదికాదు. నీవు ఒకమాటను దాని నుండి బయటకు తీసివేసినపుడు....

ఆ క్షణమందే, గొర్రెలకాపరి కొట్టబడిన క్షణమందే అది సమాప్తమైనది. పాపము పరిష్కరించబడింది. అక్కడ ఇక ఎంత మాత్రము పాపము లేదు. వారు

శుద్ధులైనారు, జరిమానా చెల్లించబడింది. జగత్తు పునాధికి ముందే, గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో పేర్లు వ్రాయబడిన వారందరు. అది సమాప్తమైనదని, యేసు చెప్పిన క్షణమందే, అది సమాప్తమైయున్నది. ఆయన, ఆ గొప్ప కాపరి, తన గొఱ్ఱెలు కొరకు వచ్చియున్నాడు. అది సమాస్తమైనది.

నీవు ఒక క్రైస్తవుడవైయున్నావు. యేసు నీ కొరకు చనిపోయిన ఏవిమోచనా దీవెనదైనా నీవు హక్కులను కలిగియున్నావు. అదంతానీయున్నది. దానికొరకు ముందే వెలచెల్లించబడింది. నీవు దానిని సరిగ్గానమ్మవలసి యున్నది, దానిని ఏదో ఊహించుట కాదు: కాని దానిని నమ్ముము, అది నీదైయున్నదని తెలుసుకొనుము, మరియు నీవు దానిని కలిగియుంటావు.

Reference:

[1] "God Who Is Rich In Mercy", Par. 30/. Proving His Word", Par. 209

[2] Christ Is The Mystery Of God Revealed" par. 242-245/., Who Is This Melchisedek, Par. 116

[3] "Modern Events Made Clear By Prophecy" (65-1206), Par.172

4] "Lean Not On Your Own Understanding" (65-0120), Par. 17% Souls In Prison Now, Pg.24

[5] The Breach", par. 85-89, 140/., Third Seal", par. 69/.. First Seal",par.29

[6]Why It Had To Be Shepherds", Par. 176-183/ Perfect Faith", Par. 146

Spiritual Building - Stone No. 112 (Updated 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany,

www.biblebelievers.de, There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading mate- rial, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine",pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,Pin - 521 230. Cell: 7337055758